సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 353 | పేజీలు : 08, వెల రూ. 2 రూ/ | శనివారం 07-03-2026


## పోలవరంలో బాబు అవే తప్పులు



❊నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన డ్యాం పనులు

❊సాంకేతిక లోపాలను సీడబ్ల్యూసీ ఎత్తిచూపడమే నిదర్శనం

❊గతంలో కాఫర్ డ్యాంలు నిర్మించకుండా డయాఫ్రం వాల్ వేయడం వల్ల అది కోతకు గురై దెబ్బతింది

❊ఇప్పుడు కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి రూ.3 వేల కోట్ల వ్యయం

ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టులో ప్రధాన(ఎర్త్ కమ్ రాక్ ఫిల్) డ్యాం పనులను నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్నారంటూ మాజీ ఎంపీ ఉండవల్లి మిగతా 2లో

## ఇక్కడి ప్రజలు అంత
# ఖర్చు పెట్టే స్థితిలో లేరు

ఏపీలో డిస్నీ ల్యాండ్ తరహా ప్రాజెక్టులు..
అసెంబ్లీలో ప్రకటించిన పర్యాటక శాఖ మంత్రి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024లో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ బాధ్యతలు చేపట్టి.. రాష్ట్రంలో అనేక ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024లో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ బాధ్యతలు చేపట్టి..రాష్ట్రంలో అనేక ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు మిగతా 2లో

★గత పాలకుల విధ్వంసం నుంచి ఏపీ పునర్నిర్మాణం జరుగుతోందని ఉద్ఘాటన

★సభలో లేకుండా పారిపోయిన పార్టీ ప్రతిపక్షం హోదా కోసం డిమాండ్ చేస్తోందని ఎద్దేవా

★ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్న సీఎం

★గడచిన పదిహేను రోజులుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ వేదికగా కేవలం చట్టాలు చేయడం మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా అర్థవంతమైన చర్చలు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

★అసెంబ్లీ సమావేశాల ముగింపు సందర్భంగా సభలో ఆయన ప్రసంగిస్తూ.. ప్రత్యర్థి పార్టీ సభకు గైర్హాజరై ప్రజా సమస్యలను గాలికొదిలేసినప్పటికీ, తాము మాత్రం ప్రజల ఆకాంక్షలే అజెండాగా ముందుకు సాగామని తెలిపారు.

★భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు.

## 13 ఏళ్ల లోపు వారికి సోషల్
# మీడియా బ్యాన్

**చిన్న పిలలపై సోషల్ మీడియా తీవ్ర ప్రభావం**

**విపక్షం లేకున్నా ఐదు కోట్ల ప్రజల కోసమే చర్చలు**

**15 రోజుల పాటు అసెంబ్లీలో చర్చలు జరిపాం**

**ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామనడం సరికాదు**



గడచిన పదిహేను రోజులుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ వేదికగా కేవలం చట్టాలు చేయడం మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా అర్థవంతమైన చర్చలు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల ముగింపు సందర్భంగా సభలో ఆయన ప్రసంగిస్తూ.. ప్రత్యర్థి పార్టీ సభకు గైర్హాజరై ప్రజా సమస్యలను గాలికొదిలేసినప్పటికీ, తాము మాత్రం ప్రజల ఆకాంక్షలే అజెండాగా ముందుకు సాగామని తెలిపారు. మిగతా 2లో

## ఈ పథకం ద్వారా 511 మంది కాపులకు లబ్ధి కలిగింది



⌘కాపుల అభివృద్ధి చంద్రబాబుతోనే...

⌘కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనని, ఆయన హయాంలోనే కాపులకు మేలు కలిగేలా పథకాలు అమలవుతున్నాయని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత స్పష్టం చేశారు.

⌘ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శుక్రవారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమె స్పందిస్తూ, కాపుల సంక్షేమానికి ఏటా బడ్జెట్ లో అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు.

అమరావతి : కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనని, మిగతా 2లో

## బొత్స ఆరోగ్యంగా హౌస్‌కు
# రావడం సంతోషకరం

**హృదయపూర్వక అభినందనలు చిట్టితల్లులు: మంత్రి లోకేశ్**

తిరుపతి జిల్లాలోని వెంకటగిరి జెడ్పీ హైస్కూల్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినుల నిజాయితీని కొనియాడారు మంత్రి నారా లోకేశ్ చిన్న వయస్సులోనే విద్యార్థినిల నీతివంతమైన ప్రవర్తన ఆదర్శనీయమని ప్రశంసించారు.

విద్యార్థినిల నిజాయితీ విద్యాశాఖ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేసిందన్నారు.

'నిజాయితీలో మా పిల్లలు బంగారం' అని మంత్రి లోకేశ్ అన్నారు.



తిరుపతి జిల్లాలోని వెంకటగిరి జెడ్పీ హైస్కూల్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినుల నిజాయితీని కొనియాడారు మంత్రి నారా లోకేశ్ చిన్న వయస్సులోనే మిగతా 2లో

## ప్రజలకు మంచి చేయండి.. లేదా
# రాజీనామా చేసి ఇంట్లో కూర్చోండి'

**కూటమి నేతలు దిగజారిపోయి మాట్లాడుతున్నారు**

తిరుమల తిరుపతి దేవస్థాన లడ్డూలో జంతు కొవ్వు కలవలేదని కేంద్ర దర్యాప్తు బృందం (సీబీఐ) ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సుప్రీంకోర్టు తెలిపిందని మాజీ మంత్రి రోజా అన్నారు

దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని చెప్పిన తర్వాత కూడా సీఎం, డిప్యూటీ సీఎం, చివరికి హోం మంత్రి కూడా దిగజారి మాట్లాడుతున్నారని చెప్పారు



తిరుమల తిరుపతి దేవస్థాన లడ్డూలో జంతు కొవ్వు కలవలేదని కేంద్ర దర్యాప్తు బృందం (సీబీఐ) ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సుప్రీంకోర్టు తెలిపిందని మిగతా 2లో

## ఇకనైనా ఆ పని చేయండి..లేదంటే ప్రాణాలు పోతాయ్ !

●ఇరాన్ దేశానికి మరో స్ట్రాంగ్ వార్నింగ్ పంపాడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇకనైనా ఆయుధాలు వదలాలని కోరారు.

●ఇరాన్ లో ఉన్న సైన్యం, IRGC, పోలీసులు ఆయుధాలు వెంటనే వదిలేయాలని పిలుపునిచ్చారు ట్రంప్.



ఇరాన్ దేశానికి మరో స్ట్రాంగ్ వార్నింగ్ పంపాడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇకనైనా ఆయుధాలు వదలాలని కోరారు. ఇరాన్ లో ఉన్న సైన్యం, మిగతా 2లో

## అమెరికా, ఇజ్రాయెల్‌తో పాటు ఆ దేశాల నౌకలపై కూడా దాడులు చేస్తాం

●హోర్ముజ్ జలసంధిని మూసివేసినట్లు ఇదివరకే ప్రకటించిన ఇరాన్

●అమెరికా, ఇజ్రాయెల్, మిత్రదేశాల నౌకలు వస్తే లక్ష్యంగా చేసుకుంటామని స్పష్టీకరణ

●యుద్ధ సమయంలో హోర్ముజ్‌ను నియంత్రించే హక్కు తమకు ఉందని వెల్లడి



అమెరికా, ఇజ్రాయెల్, యూరప్‌తో పాటు వాటికి మద్దతు పలికే దేశాల నౌకలపై కూడా దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది. మిగతా 2లో

## సంఖ్యాబలం లేదు.. ఆయనపై అవిశ్వాసం ఎలా పెడతారు



▶▶శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు పై అవిశ్వాసం పెట్టాలన్న టీడీపీ ఎమ్మెల్సీల వ్యాఖ్యలపై మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ స్పందించారు.

▶▶ఏపీ అసెంబ్లీ లో నిర్వహించిన చిట్ చాట్‌లో ఆయన మాట్లాడుతూ అసలు సంఖ్యాబలం లేకుండా మండలి చైర్మన్‌పై అవిశ్వాసం ఎలా పెడతారని బొత్స ప్రశ్నించారు.

శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు పై అవిశ్వాసం పెట్టాలన్న టీడీపీ ఎమ్మెల్సీల వ్యాఖ్యలపై మాజీ మంత్రి, మిగతా 2లో

●తాజా బడ్జెట్ 5 కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమన్న పవన్

●కూటమిలో పార్టీలు వేరువేరు సమూహాల నుంచి వచ్చాయి.

●వైసీపీ హయాంలో విద్యుత్ సంస్థలు రూ. 1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని వెల్లడి

●11 మంది ఉన్నా 1100 మంది లాగా మాట్లాడుతున్నారు.. వైసీపీపై పవన్ కల్యాణ్ సెటైర్లు

●ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

●జగన్ పాలనలో జరిగిన 'ఆర్థిక విధ్వంసం' కారణంగా రాష్ట్రం దాదాపు 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం
# 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది

**అసెంబ్లీలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ**

**15 ఏళ్లు రాష్ట్రం కోసం కలిసి పాటుపడదాం**

**మనం ఎందుకో చేసింది చెప్పుకోలేకపోతున్నాం.**


**కూటమిలో పార్టీలు కలిసికట్టుగా ఉండాలి.**



ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ గత వైసీపీ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పి ంచారు. జగన్ పాలనలో జరిగిన 'ఆర్థిక విధ్వంసం' కారణంగా రాష్ట్రం దాదాపు 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2లో

## ఉపాధి హామీ చట్టం ఇక మీద కాంట్రాక్టర్ల చేతిలోకి వెళ్తుంది



❖ఉపాధి హామీ పథకాన్ని చంపేశారు

❖కరువు పని దండుగ అనే స్థితికి తెచ్చారు .

❖మన్రేగా 100 రోజుల పని కల్పించే చట్టం .

❖కరువు పనిని పూర్తిగా భ్రష్టు పట్టించారు .

కృష్ణా జిల్లాలో కొనసాగుతున్న APCC చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి. MGN-REGA పరిరక్షణ యాత్ర గుడివాడ నియోజకవర్గం కవతవరం గ్రామంలో మన్రేగా పునరుద్ధరణకై రచ్చబండ .కవుతవరం గ్రామంలో మంచినీళ్లు కూడా లేవని రచ్చబండ దృష్టికి తీసుకొచ్చిన గ్రామస్థులు గ్రామస్థుల ఎదుటే కృష్ణా జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మిగతా 2లో

## ఎండలు మండిపోతున్నాయి జాగ్రత్తలు తప్పనిసరి

డాక్టర్ సాయిశ్రీ




**ప్యాపిలి మార్చి 06 (సీమ కిరణం న్యూస్):** ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో ఇటు సామాన్య ప్రజలు, వాహనదారులు ఎండ తగ్గాక లేదా ఉదయం లేవగానే ప్రయాణం చేస్తే బాగుంటుంది అని పిహెచ్సి వైద్య అధికారిని డాక్టర్ సాయి శ్రీ అన్నారు. ఎక్కువ ఎండ ఉన్న సమయంలో ప్రజలు తప్పనిసరిగా మజ్జిగ లేదా ఓ ఆర్ యస్ ప్యాకెట్లు వాడడం వల్ల బాడీలో ఇమ్యూనిటీ పవర్ పెంచుతూ ఎండ దెబ్బ నుంచి ఉపశమనం కలుగుతుంది అన్నారు. ప్రయాణికులు ఉదయం లేదా సాయంత్రం వేళల్లో ప్రయాణిస్తే వడదెబ్బ తగలకుండా ఉండే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఎండలు ఎక్కువగా ఉన్నాయి వాహనదారులు ఎండలలో ప్రయాణించడం వలన మెదడు భాగంలో ఉన్నటువంటి నరాలు దెబ్బతినే అవకాశాలు ఉంటాయి అని తెలిపారు. ఎండ తీవ్రత నుంచి తప్పించుకునేందుకు సామాన్య ప్రజలు, రైతులు, తలపై టోపీలు, టవల్ లాంటివి తప్పనిసరి అని తెలిపారు. .

## అధ్వానంగా మారిన మురికి కాలువలు

మురుగు కాలువలు శుభ్రం చేయండి


15వ వార్డు ప్రజలు





**వెల్దుర్తి, మార్చి 06, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలోని వెల్దుర్తి మండల కేంద్రంలో 15వ వార్డు నందు మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాలువలు చాలా రోజులుగా శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వ్యాపిస్తోంది. దీంతో పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక గ్రామస్తులు చెబుతున్న వివరాల ప్రకారం వార్డులో మురికి కాలువలు తీయడానికి పంచాయతీ సిబ్బంది రావడం లేదని తెలిపారు. ఇంటి పన్నులు, ఇతర చార్జీలు వసూలు చేయడానికి మాత్రం అధికారులు తరచూ వస్తున్నారని, కానీ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై పలుమార్లు పంచాయతీ కార్యాలయాన్ని ఆశ్రయించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు. పంచాయతీ బోర్డు వద్దకు వెళ్లి ఈవో లక్ష్మీ నాథ్ ను ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో దోమలు పెరిగి, దుర్వాసన వ్యాపించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి మురికి కాలువలను శుభ్రం చేయాలని, వార్డులోని పలు సమస్యలను పరిష్కరించాలని 15వ వార్డు ప్రజలు కోరుతున్నారు.

## అంటూ వ్యాధుల నివారణ పై జిల్లా కలెక్టర్ సమీక్ష





**మార్చి 06 (సీమ కిరణం న్యూస్):** టువ్యాధుల నివారణ పై జిల్లా ఉమ్మడి తనిఖీ కమిటీ(జె ఐ సి ) మరియు అంతర్ విభా గాల ప్రతిస్పందన బృందాల(ఆర్ ఆర్ టి ) ప్రాముఖ్యత పనితీరును జిల్లా కలెక్టర్ డా. సిరి కలెక్టరేట్ నందు శుక్రవారం సమీక్షించారు. వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ, ఆర్ డబ్ల్యు ఎస్ , విద్యాశాఖ, అనిమల్ హస్బండరి, అగ్రికల్చర్, డి.సి.హెచ్.ఎస్. రూరల్ డెవలప్మెంట్, మున్సిపల్ అర్బన్ డెవలప్మెంట్, వెల్ఫేర్ డిపార్ట్మెంట్స్, వాలంటరీ ఆర్గనైజేషన్స్ జిల్లా స్థా యి అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు పాఠశాలలు, వసతిగృహంలో ఎప్పటికప్పుడు తనిఖీ చేసి సమస్యలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్ లో భోజనము, త్రాగునీటి, శానిటేషన్, డ్రైనేజ్, కీటక జంతు సంబంధిత వ్యాధులను మొదటి ప్రాధాన్యతగా గుర్తించాలన్నారు. సమస్యలు ఉంటే 24 గంటల్లోపు స్పందించాలన్నారు. అధికారులు సమన్వయపరచుకుని అంటూవ్యాధులు వ్యాప్తి చెందకుండా, మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. సంబంధిత శాఖ అధికారుల వద్ద హాస్టల్ల వివరాలు, విద్యార్థులు, వార్డెన్ల వివరాలు, ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉండాలన్నారు. హాస్టల్లోని వసతులు ఐ.ఇ టాయిలెట్స్, కొళాయిలు, విద్యుత్ సరఫరా మొదలైన వాటిని పరిశీలించాలన్నారు. పరిసరాలను శుభ్రపరిచి ఈగలు, దోమలు, ఎలుకలు, వీధి కుక్కలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి వసతులను తరచుగా క్లోరినేషన్ చేయించాలన్నారు. సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరుగకుండా డ్రైవర్లు నిబంధనలు కచ్చితంగా పాటించాలి



కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



**కర్నూలు (ప్రతినిధి, మార్చి 06, (సీమకిరణం న్యూస్) :** రోడ్డు ప్రమాదాలు జరుగకుండా డ్రైవర్లు నిబంధనలు కచ్చితంగా పాటించాలని, సత్ ప్రవర్తనతో మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. శుక్రవారం ఏ.పి.ఎస్. ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాలలో శిక్షణ పొందుతున్న ఆర్టీసీ డ్రైవర్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ సంస్థలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం (గ్రాశీంఙఅజవ ాబఎశ్రీఅఎ ావతీఎవజ్ఱఅశీఅ) పెంపొందించడంలో ఆర్టీసీ సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.. డ్రైవర్లు సత్ ప్రవర్తనతో మెలగుతూ ప్రయాణికులకు మర్యాదపూర్వకంగా, గౌరవంతో సేవలు అందించాలని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించిన కలెక్టర్, కొంతమంది డ్రైవర్లు వంతెనలపై, రహదారులపై ఓవర్‌టేక్ చేయడం ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. నిబంధనలను తప్పకుండా పాటిస్తూ రాష్ డ్రైవింగ్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని తెలిపారు. ప్రతి డ్రైవర్ తన కుటుంబాన్ని మాత్రమే కాదు, బస్సులో ప్రయాణించే ప్రతి ప్రయాణికుడి కుటుంబ భద్రతను కూడా గుర్తుంచుకుని బాధ్యతాయుతంగా వాహనం నడపాలని అన్నారు. ఇటీవల జరిగిన చిన్నటేకూరు బస్సు ప్రమాదం తనను కలచివేసిందని పేర్కొన్న కలెక్టర్, ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండాలంటే డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ప్రతి నెలా సుమారు 25 నుండి 30 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, అందులో ఎక్కువ మంది యువత ఉండటం ఆందోళనకరమని తెలిపారు. అందువల్ల ఓవర్ స్పీడ్‌కు వెళ్లకుండా నిర్ణీత వేగంతోనే వాహనాలు నడపాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా బస్సులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని తెలిపారు. ప్రజల్లో ఆర్టీసీకి మంచి పేరు రావాలంటే సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. అలాగే బస్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని అధికారులకు ఆదేశించారు. టాయిలెట్లు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, త్రాగునీరు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆర్.టి.సి పరిసర ప్రాంతాల్లో కూడా పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ విషయంలో లోపాలు గుర్తించినందుకు ఎమ్మిగనూరు డిపో మేనేజర్‌పై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని హెచ్చరించారు. డ్రైవర్ల సంక్షేమానికి సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ప్రయాణ సౌకర్యం అందించడంలో ఆర్టీసీ డ్రైవర్లు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. పి రాఘవ కుమార్, రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు, డిపో మేనేజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## మెనూ చార్జీలు తక్షణమే పెంచాలి

యాప్స్ అన్నింటిని సవరించి ఒకే అప్ గా పెట్టాలి

ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్, ఏఐటియుసి అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె . లలిత



**వెల్దుర్తి, మార్చి 06, (సీమకిరణం న్యూస్) :** వెల్దుర్తిలో రాష్ట్రంలో ఉన్నటువంటి అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు మినీ టీచర్లకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం 8న వేతనాలు పెంచుతూ ప్రకటించాలని, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. జె . లలిత విలేకరుల సమావేశంలో తెలిపారు. ప్రస్తుతం ఉన్నటువంటి నిత్యవసర సరుకుల ధరలు, డీజిల్, గ్యాస్, పెట్రోల్, పిల్లల స్కూల్ ఫీజులు, అంగన్వాడి సెంటర్ నిర్వహణకు సంబంధించిన ఖర్చులు, విపరీతంగా పెరుగుతున్న సందర్భంలో, ప్రస్తుతం ఇస్తున్నటువంటి గౌరవ వేతనాలు, సరిపోక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని, ఆమె తెలిపారు. గత 50 సంవత్సరాల నుండి పనిచేస్తున్నప్పటికీ ఎలాంటి ఈఎస్ఐ, పెన్షన్, గ్రాజుడుటి,ఇన్సూరెన్స్, పెన్షన్స్ సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆమె తెలియజేశారు. మే నెల అంతా వేసవి ప్రకటించాలని, సంక్షేమ పథకాల అర్బన్ రూరల్ తేడా లేకుండా అందరికీ వర్తింపచేయాలని, ప్రస్తుతం ప్రీ స్కూల్ పిల్లలకి ఇస్తున్నటువంటి మెనూ చార్జీలు తక్షణమే పెంచాలని, యాప్స్ అన్నింటిని సవరించి ఒకే అప్ గా పెట్టాలని ఈ నాలుగు ప్రధానమైన డిమాండ్లను అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు ప్రకటించాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో, మాధవ స్వామి ఏఐటీయూసీ మండల కార్యదర్శి రేణుక, ఏఫ్షెబా,రామలక్ష్మి సుజాత, లలితలు పాల్గొన్నారు.

## ఉడుములపాడు చెరువులో జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల









**డోన్ టౌన్, ఫిబ్రవరి 06,(సీమ కిరణం న్యూస్):** డోన్ మండలంలోని ఉడుములపాడు చెరువులో జంగిల్ క్లియరెన్స్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఈ రోజు శుక్రవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువులు మరియు నీటి వనరుల అభివృద్ధి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో ముఖ్యమని తెలిపారు. చెరువులో పెరిగిన అడవి మొక్కలను తొలగించడం ద్వారా చెరువు నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే అన్నారు.ప్రభుత్వం చెరువుల పునరుద్ధరణకు మరియు నీటి వనరుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రైతులకు ప్రయోజనం కలిగే విధంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## మమ్మరంగా సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కోట్ల











**డోన్ టౌన్, ఫిబ్రవరి 06,(సీమ కిరణం న్యూస్):** మార్చి 9వ తేదీన డోన్ మండలం కొత్తబురుజు గ్రామంలో నిర్వహించనున్న నూతన పట్టాదారుల పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేయనున్న సందర్భంగా కొత్తబురుజు గ్రామ సమీపంలో ఏర్పాటు చేస్తున్న హెలిపాడ్ ప్రాంగణాన్ని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియ , జాయింట్ కలెక్టర్ కార్తీక్ , ఎస్పీ సునీల్ శిరాన్ తో కలిసి చర్చించి అవసరమైన సూచనలు ఎమ్మెల్యే ఇచ్చారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## క్రమశిక్షణతో చదివి కర్నూలు జిల్లాకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి

కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు.



**కర్నూలు ప్రతినిధి మార్చి 06 (సీమ కిరణం న్యూస్):** తల్లిదండ్రులు పడే కష్టాలను గుర్తించి, విద్యార్థులు కష్టపడి క్రమశిక్షణతో చదివి కర్నూలు జిల్లాకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు నర్సింగ్ విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. నగరం లోని కిసాన్ ఘాట్ వద్ద ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఎం. పి .(ఎల్ ఎస్ ) నిధులతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు మంజూరైన బస్సును కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తను ఎంపీగా గెలిచిన తర్వాత, సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బంది వచ్చి గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే నర్సింగ్ విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఒక బస్సు కావాలని అడగడం జరిగిందన్నారు. ఆ రోజు ఇచ్చిన హామీలో భాగంగా ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద బస్సును శాంక్షన్ చేసి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కర్నూలు పార్లమెంట్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల నుండి ఎంతో మంది విద్యార్థులు ఇక్కడికి వచ్చి చదువుకుంటున్నారు కాబట్టి, ప్రతి ఒక్కరూ ఈ బస్సును చాలా జాగ్రత్తగా ఉపయోగించు కోవాలన్నారు. కళాశాలలో ప్రిన్సిపాల్, లెక్చరర్ల ఇచ్చే సలహాలను పాటిస్తూ చదువును నిర్లక్ష్యం చేయకుండా బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కర్నూలు మెడికల్ కళాశాలకు కూడా బస్సు కావాలని కోరడం జరిగిందని, వచ్చే బడ్జెట్‌లో మెడికల్ కాలేజీకి తప్పకుండా నిధులు కేటాయించి బస్సు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే రోజుల్లో ఈ కాలేజీకి ఏ అవసరం ఉన్నా తన వంతు సహకారం అందిస్తానన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ క్లినికల్ ట్రైనింగ్, ఇతర విద్య పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్ళే విద్యార్థులకు ఈ బస్సు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదువుకొని జీవితంలో స్థిరపడాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్ డా.చంద్రశేఖర్, సిపిఓ భారతి, డిఎంహెచ్ఓ డా.భాస్కర్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీ వాడుతున్నా కరెంట్ బిల్లు తక్కువ రావాలా? అయితే ఇలా చేయండి!



వేసవిలో ఏసీ వాడినా కరెంటు బిల్లు తగ్గించుకోవడం సాధ్యమే. సరైన ఉష్ణోగ్రత (24-26 ℃) సెట్ చేయడం, ఫిల్టర్లు శుభ్రం చేయడం, కిటికీలు మూసి ఉంచడం, సీలింగ్ ఫ్యాన్ ఉపయోగించడం వంటివి పాటించాలి. ఇన్వర్టర్ ఏసీలు, 5-స్టార్ రేటింగ్ మోడల్స్ ఎంచుకోవడం ద్వారా గణనీయంగా విద్యుత్ ఆదా చేయవచ్చు. వేసవికాలంలో ఎండలు తీవ్రంగా ఉండటంతో చాలా కుటుంబాలు ఏసీలపై ఆధారపడుతున్నాయి. అయితే ఏసీ వాడితే కరెంట్ బిల్లు భారీగా వస్తుందనే భయం చాలామందిలో ఉంది. కానీ కొన్ని సాధారణ జాగ్రత్తలు పాటిస్తే ఏసీ వాడుతూ కూడా విద్యుత్ బిల్లును గణనీయంగా తగ్గించుకోవచ్చు. ఏసీ టెంపరేచర్‌ను 24--26 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉంచడం ఉత్తమం. చాలామంది 18 లేదా 20 డిగ్రీల వరకు తగ్గిస్తారు. దీని వల్ల కంప్రెసర్ ఎక్కువ సమయం పనిచేసి విద్యుత్ వినియోగం పెరుగుతుంది. ప్రతి 1 డిగ్రీ తగ్గించినా బిల్లు 5--7 శాతం పెరిగే అవకాశం ఉంది. ఏసీ ఫిల్టర్లను నెలకు కనీసం ఒకసారి శుభ్రం చేయాలి. దుమ్ము పేరుకుపోతే గాలి ప్రవాహం తగ్గి యంత్రం ఎక్కువ శ్రమపడుతుంది. దీని వల్ల విద్యుత్ వినియోగం పెరుగుతుంది. అలాగే ఏసీ సర్వీసింగ్‌ను సీజన్ ప్రారంభానికి ముందే చేయించడం మంచిది. గదిలోని కిటికీలు, తలుపులు బాగా మూసి ఉండేలా చూసుకోవాలి. బయట నుంచి వేడి గాలి లోపలికి రాకుండా సీలింగ్ చేయడం వల్ల కూలింగ్ త్వరగా జరుగుతుంది. కర్టెన్లు లేదా బ్లైండ్లు ఉపయోగించడం ద్వారా సూర్యకిరణాల వేడిని తగ్గించవచ్చు ఏసీతో పాటు సీలింగ్ ఫ్యాన్‌ను కూడా తక్కువ వేగంతో ఆన్‌లో ఉంచితే గాలి సమానంగా పాకి గది త్వరగా చల్లబడుతుంది. దీని వల్ల టెంపరేచర్‌ను ఎక్కువగా తగ్గించాల్సిన అవసరం ఉండదు. ఇన్వర్టర్ ఏసీలు సాధారణ ఏసీలతో పోలిస్తే 30--40 శాతం వరకు విద్యుత్ ఆదా చేస్తాయి. కొత్తగా కొనుగోలు చేసే వారు 5-స్టార్ రేటింగ్ ఉన్న మోడళ్లను ఎంపిక చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. సరైన వినియోగ అలవాట్లు, సమయానికి నిర్వహణ ఉంటే ఏసీ వాడినా కరెంట్ బిల్లు నియంత్రణలో ఉంచుకోవచ్చు.

## డైమండ్ ఆభరణాలు కొంటున్నారా?.. BIS కొత్త రూల్ తెలియకపోతే మీ డబ్బు బూడిదలో పోసిన పన్నీరే!




మెరిసేదంతా బంగారం కాదు.. అలాగే మెరిసే ప్రతి రాయి వజ్రం కాదు. వజ్రాల పట్ల మోజు ఉన్నవారికి, పెళ్లిళ్ల సీజన్‌లో డైమండ్ జ్యువెలరీ కొనాలనుకునే వారికి కేంద్ర ప్రభుత్వం ఒక భారీ ఊరటనిచ్చింది. బంగారానికి హాల్‌మార్కింగ్ ఉన్నట్లే, ఇప్పుడు వజ్రాలకు కూడా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (BIS) కఠినమైన నిబంధనలను అమలులోకి తెచ్చింది. నకిలీ వజ్రాల ఉచ్చులో పడి వినియోగదారులు తమ కష్టార్జితాన్ని పోగొట్టుకోకుండా ఉండటమే ఈ కొత్త మార్పు ప్రధాన లక్ష్యం. అసలు ఈ కొత్త రూల్ ఏంటి? మీరు వజ్రం కొనేటప్పుడు ఏమని అడగాలి? పూర్తి వివరాలు మీకోసం.. మార్కెట్‌లోకి 'ల్యాబ్ గ్రోన్ డైమండ్స్' (ప్రయోగశాలలో తయారైన వజ్రాలు) వెల్లువలా వస్తున్నాయి. ఇవి చూడటానికి సహజ వజ్రాలలాగే ఉన్నా, ధరలో మాత్రం చాలా తక్కువ. వీటిని 'ఎకో డైమండ్స్', 'నేచర్స్ డైమండ్స్' వంటి ఆకర్షణీయమైన పేర్లతో అమ్మి వినియోగదారులను గందరగోళానికి గురిచేస్తున్నారు. ఈ మోసాలకు చెక్ పెట్టేందుకు దీ×ూ ఇప్పుడు 'డైమండ్' అనే పదానికి కొత్త నిర్వచనం ఇచ్చింది. ఇకపై వజ్రాల వ్యాపారులు వినియోగదారులకు అబద్ధాలు చెప్పడం సాధ్యం కాదు. వజ్రాల పరిశ్రమలో పారదర్శకతను పెంచే ఈ చారిత్రాత్మక నిర్ణయం గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

1. 'వజ్రం' అంటే సహజమైనదే ఉండాలి!

BIS కొత్త నిబంధన ప్రకారం, ఏదైనా జ్యువెలరీ షాపులో కేవలం వజ్రం(Diamond) అనే పదాన్ని ఉపయోగిస్తే.. అది భూమి లోపల లభించే 'సహజ వజ్రం' (Natural Diamond) అని మాత్రమే అర్థం. ఒకవేళ అది ల్యాబ్‌లో తయారైతే, దానిని తప్పనిసరిగా ల్యాబ్ గ్రోన్ డైమండ్ అని మాత్రమే పిలవాలి.

2. ఆకర్షణీయమైన పేర్లతో మోసం చెల్లదు!

గతంలో ల్యాబ్ వజ్రాలను ఎకో డైమండ్, ప్యూర్ డైమండ్ వంటి పేర్లతో అమ్మి వినియోగదారులను బురిడీ కొట్టించేవారు. ఇకపై ఇలాంటి షార్ట్-కట్ పేర్లు వాడటానికి వీల్లేదు. వినియోగదారుడు తాను దేనికి డబ్బు చెల్లిస్తున్నాడో (సహజమైనదా లేదా ల్యాబ్‌లో తయారైనదా) ఖచ్చితంగా తెలిసేలా విక్రయదారులు పారదర్శకంగా వ్యవహరించాలి.

3. వినియోగదారుల హక్కు -- నిపుణుల స్పందన

నేచరల్ డైమండ్ కౌన్సిల్ వీణ సుదర్శన్ జైన్ మాట్లాడుతూ, "తాము ఏమి కొనుగోలు చేస్తున్నామనే నిజం తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉంది" అని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం వల్ల మార్కెట్‌లో నమ్మకం పెరుగుతుందని ఆనంద్ జ్యువెల్స్ వంటి ప్రముఖ వ్యాపారులు కూడా స్వాగతించారు. ల్యాబ్ వజ్రాల తయారీదారులు కూడా తమ ఉత్పత్తులను సరైన పేరుతో గుర్తించడం పరిశ్రమకు మంచిదని అభిప్రాయపడ్డారు.

మీరు వజ్రం కొనేటప్పుడు చేయాల్సినవి:

సర్టిఫికేట్ అడగండి: అది సహజ వజ్రమా లేదా ల్యాబ్ వజ్రమా అని స్పష్టంగా ఉన్న సర్టిఫికేట్ కోరండి.

BIS **ప్రమాణాలు:** దుకాణదారుడు BIS కొత్త నిబంధనలను పాటిస్తున్నాడో లేదో తనిఖీ చేయండి.

**స్పష్టత తీసుకోండి:** ఆకర్షణీయమైన పేర్లతో కాకుండా, సాంకేతిక నామంతో బిల్లుపై రాయించుకోండి.

## మీ జీతం, పొదుపు, ఎఫ్‌డీలు అన్నీ ఒకే చోట ఉంటే.. మీరు రిస్క్‌లో ఉన్నట్లే! నిపుణుల డెడ్లీ వార్నింగ్!




నెలవారీ జీతం, పిల్లల ఫీజులు, ఎమర్జెన్సీ ఫండ్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు.. ఇలా అన్నీ ఒకే బ్యాంకు ఖాతాలో ఉంటే మేనేజ్ చేయడం సులభం అని మీరు అనుకుంటున్నారా? అయితే మీరు ప్రమాదంలో ఉన్నట్లే! బ్యాంకులు దివాలా తీయడం అరుదు కావచ్చు, కానీ సాంకేతిక లోపాలు, సర్వర్ సమస్యలు మీ ఆర్థిక జీవితాన్ని క్షణాల్లో స్తంభింపజేయగలవు. అన్నింటికీ మించి, మన దేశంలో మీ డిపాజిట్లకు ప్రభుత్వం ఇచ్చే భీమా పరిమితి ఎంతో తెలిస్తే మీరు షాక్ అవుతారు. బ్యాంకింగ్ సౌలభ్యం కోసం మనం తీసుకుంటున్న రిస్క్ ఎంత? ఒకే బ్యాంకులో లక్షలాది రూపాయలు దాచుకోవడం సురక్షితమేనా? భారతీయ చట్టాల ప్రకారం మీ డిపాజిట్లకు కేవలం రూ. 5 లక్షల వరకు మాత్రమే గ్యారెంటీ ఉంటుంది. మరి అంతకంటే ఎక్కువ మొత్తం ఉన్నవారు ఏం చేయాలి? సర్వర్ డౌన్ అయినప్పుడు మీ క్రెడిట్ స్కోరు దెబ్బతినకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? మీ డబ్బు కరిగిపోకుండా ఉండటానికి ఖాతాలను ఎలా విభజించాలో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

1. రూ. 5 లక్షల భీమా పరిమితి -- చేదు నిజం

భారతదేశంలో డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (DICGC) నియమాల ప్రకారం, ఒక బ్యాంకు దివాలా తీస్తే మీ సేవింగ్స్, ఖీణ, RD అన్నీ కలిపి ప్రభుత్వం గరిష్టంగా రూ. 5 లక్షల వరకు మాత్రమే గ్యారెంటీ ఇస్తుంది. మీరు ఆ బ్యాంకులో రూ. 30 లక్షలు దాచుకున్నా, చట్టబద్ధంగా మీకు దక్కేది కేవలం 5 లక్షలే! అందుకే మీ పొదుపును రెండు లేదా మూడు వేర్వేరు బ్యాంకుల్లో ఉంచడం వల్ల మీ భీమా రక్షణ ఆటోమేటిక్‌గా పెరుగుతుంది.

2. సర్వర్ డౌన్ -- మీ సిబిల్ (CIBIL)కు ముప్పు

బ్యాంకు మునిగిపోకపోయినా, తరచుగా వచ్చే సాంకేతిక సమస్యలు మీ జువీ× చెల్లింపులను అడ్డుకోవచ్చు. సరైన సమయంలో సర్వర్ పనిచేయక EMI బౌన్స్ అయితే, మీ జ×దీ×ూ స్కోరు దెబ్బతింటుంది. ఈ ఉద్రిక్తతను నివారించడానికి ఎల్లప్పుడూ మరొక బ్యాంకులో 'ప్లాన్ బి' ఖాతా ఉండటం ఉత్తమం.

3. 'ప్లాన్ బి' బ్యాంకింగ్ అవసరం

ఒక బ్యాంకు సర్వర్ మొరాయించినప్పుడు లేదా ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు, మరో బ్యాంకు ఖాతా మీ చేయి పట్టుకుంటుంది. మీ అత్యవసర నిధిని వేరే బ్యాంకులో ఉంచడం వల్ల అనవసరమైన ఖర్చులకు బ్రేక్ వేయడంతో పాటు భద్రత కూడా లభిస్తుంది.

**ఖాతాలను ఇలా విభజించండి :**

మొదటి ఖాతా: జీతం మరియు రోజువారీ లావాదేవీల (EMI, బిల్లులు) కోసం వాడండి.

రెండవ ఖాతా: అత్యవసర నిధి, ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం కేటాయించండి.

వ్యాపార ఖాతా: మీరు ఏదైనా బిజినెస్ చేస్తుంటే, దానికి పూర్తిగా ప్రత్యేక కరెంట్ ఖాతాను మెయింటైన్ చేయండి.

ఇది కేవలం సమాచారం మాత్రమే. సంస్థ దీనికి బాధ్యత వహించదు. మీ ఆర్థిక నిర్ణయాలు తీసుకునే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం శ్రేయస్కరం. డిపాజిట్ భీమా నియమాలను ఎప్పటికప్పుడు RBI వెబ్‌సైట్‌లో తనిఖీ చేసుకోండి.

## వార్ ఎఫెక్ట్.. భారత్‌కు తప్పని ఇబ్బందులు! గిడ్డంగుల్లో మూలుగుతున్న బియ్యం



ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ పరిస్థితులు భారత బాస్మతి బియ్యం ఎగుమతులను తీవ్రంగా దెబ్బతీశాయి. ఢిల్లీ గిడ్డంగుల్లో 4 లక్షల టన్నుల బియ్యం నిలిచిపోగా, కొన్ని సముద్రం లో చిక్కుకున్నాయి. గల్ఫ్ దేశాలకు ఎగుమతులు ఆగిపోవడం తో బాస్మతి ధరలు 10 శాతం పడిపోయాయి. మధ్యప్రాచ్యంలో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులు భారత మార్కెట్లపై ప్రత్యక్ష ప్రభావం చూపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందిన సుగంధ బాస్మతి బియ్యం ఇప్పుడు ఢిల్లీలోని నయా బజార్ గిడ్డంగుల్లో నిలిచిపోతోంది. ఎగుమతులు దాదాపు పూర్తిగా ఆగిపోయాయి. వ్యాపారులు, రైతులు, ఎగుమతిదారులు, దేశ ఆర్థిక వ్యవస్థపై దీని భారం పడుతోంది. ఎగుమతిదారుల ప్రకారం సుమారు 4 లక్షల టన్నుల బాస్మతి వివిధ ప్రదేశాల్లో నిలిచిపోయింది. కొన్ని సరుకులు సముద్రంలోనే నిలిచిపోయాయి. మరికొన్ని ఓడరేవుల్లో నిలిచాయి. గిడ్డంగుల్లో భారీ నిల్వలు పేరుకుపోతున్నాయి. ఈ సమస్య కేవలం ఇరాన్‌కే పరిమితం కాదని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ఇరాక్, బెహ్రెయిన్, కువైట్, ఖతర్ వంటి గల్ఫ్ దేశాల మార్కెట్లు కూడా ప్రభావితమయ్యాయి.

### ధరల్లో క్షీణత

ఫిబ్రవరిలో బలమైన డిమాండ్ కారణంగా బాస్మతి ధరలు 5--10 శాతం పెరిగాయి. కానీ యుద్ధం ప్రారంభమైన తరువాత మార్కెట్ క్షీణించింది. గత నాలుగు రోజుల్లోనే అంతర్జాతీయ మార్కెట్లో ధరలు దాదాపు 10 శాతం పడిపోయినట్లు వ్యాపారులు చెబుతున్నారు. దేశీయ మార్కెట్లో కూడా 5--6 శాతం వరకు ధరలు తగ్గాయి. యుద్ధ పరిస్థితులతో పాటు అమెరికా ఆంక్షల ముప్పు కూడా ఇరానియన్ కొనుగోలుదారుల నుండి చెల్లింపులు స్వీకరించడంపై అనిశ్చితిని పెంచింది. వాణిజ్య నౌకలకు బీమా కవరేజ్ పొందడం కష్టమవడంతో సరుకు రవాణా నిలిచిపోయింది.

### గల్ఫ్ మార్కెట్ ప్రాధాన్యం

భారత బాస్మతి ప్రధానంగా పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో పండుతుంది. దేశం మొత్తం బాస్మతి ఎగుమతుల్లో దాదాపు 70 శాతం గల్ఫ్ దేశాలకు వెళ్తుంది. ఇందులో ఇరాన్ ఒక్కటే సుమారు 25 శాతం వాటా కలిగి ఉంది. 2024--25లో భారత్ ఇరాన్‌కు సుమారు రూ.6,374 కోట్ల విలువైన బాస్మతి బియ్యం ఎగుమతి చేసినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ ప్రధాన మార్కెట్ అకస్మాత్తుగా మూసుకుపోవడం వల్ల రైతుల ఆదాయంపై, ఎగుమతిదారుల లాభాలపై, దేశ వ్యవసాయ వాణిజ్య సమతుల్యతపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. పరిస్థితి త్వరగా సాధారణ స్థితికి రాకపోతే, బాస్మతి రంగం దీర్ఘకాలిక సవాళ్లను ఎదుర్కొనాల్సి రావచ్చు.

## కార్పొరేట్ కంపెనీల్లో ప్రమోషన్లు ఎవరికి ఎక్కువ? ఆడవారికా? మగవారికా? సంచలన నిజాలు



భారత కంపెనీల్లో ఉన్నత నాయకత్వ స్థానాలకు చేరుకునే సమయంలో పురుషులు, మహిళల ప్రయాణం భిన్నంగా ఉంటోంది. మహిళలు తరచుగా ఎక్కువ కెరీర్ మార్పులు చేస్తూ, సహాయక పాత్రలకే పరిమితమవుతున్నారు. దీనికి కారణం ప్రతిభ కొరత కాదు, సంస్థల నిర్మాణపరమైన విధానాల్లోని లోపాలు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించేలా కంపెనీలు తమ ప్రమోషన్ విధానాలను, పాత్రల కేటాయింపులను పునఃపరిశీలించాలి. ఇండియాలోని కంపెనీలు సమాన అవకాశాల గురించి ఎన్నో సంవత్సరాలుగా మాట్లాడుతున్నాయి. అయితే ఉన్నత నాయకత్వ స్థాయికి చేరుకునే సమయంలో పురుషులు, మహిళల ప్రయాణం ఇంకా భిన్నంగా ఉంటోందని తాజా అధ్యయనం స్పష్టం చేసింది. సమస్య ఆశయంలో లేదని, సంస్థల నిర్మాణాత్మక విధానాల్లోనే ఉందని నిపుణులు చెబుతున్నారు. 'జెండర్ అండ్ లీడర్‌షిప్ ఎట్ ఇండియా ఇంక్' పేరుతో నిర్వహించిన ఈ అధ్యయనంలో పురుషులు, మహిళలు రెండూ కెరీర్ వృద్ధి, ఉద్దేశ్యపూర్వక పని, బలమైన నాయకత్వ సంస్కృతిని సమానంగా కోరుకుంటున్నట్లు తేలింది. అయితే 50 ఏళ్ల వయస్సుకు చేరుకునే సమయానికి దాదాపు 49 శాతం మంది పురుషులు ఒకే సంస్థలో సీనియర్ నాయకత్వ స్థానాలకు ఎదగగా, మహిళల్లో ఆ సంఖ్య కేవలం 20 శాతం మాత్రమే. అంటే మహిళలు నాయకత్వ స్థాయికి చేరడానికి తరచుగా కంపెనీలు మార్చాల్సి వస్తోంది.

### మహిళలకు ఎక్కువ కెరీర్ మార్పులు

సగటున మహిళలు 4.13 కెరీర్ మార్పులు చేస్తుండగా, పురుషులు 3.17 మార్పులు మాత్రమే చేస్తున్నారు. సంస్థలలో స్పష్టమైన ప్రమోషన్ మార్గాలు లేకపోవడం వల్ల మహిళలు సహాయక మేనేజర్లు, మంచి పని సంస్కృతి లేదా కొత్త అవకాశాల కోసం ఇతర కంపెనీలను ఆశ్రయించాల్సి వస్తోంది. మహిళా నాయకులలో సగం మంది మానవ వనరులు (HR), కమ్యూనికేషన్లు వంటి సహాయక పాత్రల్లో ప్రారంభం అవుతున్నారు. అయితే పురుషులు ఎక్కువగా ఆదాయాన్ని నేరుగా ప్రభావితం చేసే 'కోర్ బిజినెస్' పాత్రల్లో ఉంటున్నారు. ఈ కోర్ పాత్రలే సాధారణంగా సీనియర్ నాయకత్వానికి సోపానాలు. 35 ఏళ్లలోపు వయసున్న నాయకుల్లో 38 శాతం మహిళలు సహాయక పాత్రల్లో ఉండగా, పురుషుల్లో అది 22 శాతం మాత్రమే. లాభనష్టాల (ౡడూ) బాధ్యత నిర్వహణలో 91 శాతం పురుషులకు అనుభవం ఉండగా, మహిళల్లో అది 68 శాతం మాత్రమే. అమ్మకాల అనుభవం విషయంలో అంతరం ఇంకా ఎక్కువ 90 శాతం పురుషులు, 45 శాతం మహిళలు మాత్రమే ఈ అనుభవాన్ని పొందారు. ఈ అనుభవాలు ఉన్నత పదవులకు కీలకంగా పరిగణించబడతాయి. 84 శాతం పురుషులు నాయకత్వ నిర్ణయాలు నిష్పాక్షికంగా ఉంటాయని నమ్ముతుండగా, మహిళల్లో 65 శాతం మాత్రమే అలా భావిస్తున్నారు. వ్యవస్థ న్యాయంగా లేదనే భావన ఉన్నప్పుడు, అధిక బాధ్యత లేదా రిస్క్ తీసుకునే పాత్రలను చేపట్టడంలో మహిళలు వెనుకడుగు వేయవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం సమస్య ప్రతిభ కొరతలో లేదు. అది వ్యవస్థల రూపకల్పనలో ఉంది. కంపెనీలు అధిక ప్రభావశీల పాత్రలను ఎలా కేటాయిస్తున్నాయి? ప్రమోషన్లు ఎలా నిర్ణయిస్తున్నాయి? కెరీర్ మార్గాలు ఎంత పారదర్శకంగా ఉన్నాయి? అనే అంశాలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉంది. కార్పొరేట్ భారతదేశంలోని మహిళలకు ఆశయం ఇప్పటికే ఉంది. ఇప్పుడు అవసరమైంది. ఆ ఆశయాన్ని సాకారం చేసుకునే సమాన అవకాశాల వేదిక.



## హెయిర్ కట్ వివాదంలో రూ.2 కోట్ల పరిహారం..! సుప్రీం కోర్టు సంచలన తీర్పు

బ్యాడ్ హెయిర్‌కట్‌కు కోటి రూపాయల పరిహారం కోరిన మహిళ కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. వినియోగదారుల కమిషన్ రూ.2 కోట్లు విధించినా, సుప్రీంకోర్టు దానిని రూ.25 లక్షలకు తగ్గించింది. భావోద్వేగాల ఆధారంగా కాకుండా, పక్కా ఆధారాలు, ×ు=లు వంటివి సమర్పించకపోతే భారీ పరిహారం ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. మనమందరం అప్పుడప్పుడు సెలూన్లకు వెళ్లి హెయిర్ కట్ చేయించుకుంటాం. కానీ హెయిర్ కట్ సరిగా రాకపోతే కోపం రావడం సహజం. అయితే అదే కారణంగా కోట్ల రూపాయల పరిహారం డిమాండ్ చేయవచ్చా? ఈ ప్రశ్నకు సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. ఈ ఘటన 2018 ఏప్రిల్‌లో జరిగింది. ××వీ కలకత్తా నుండి మేనేజ్‌మెంట్ డిగ్రీ పొందిన ఒక మహిళ ఢిల్లీలోని ఫైవ్ స్టార్ హోటల్‌లోని బ్యూటీ సెలూన్‌కు వెళ్లి హెయిర్ కట్ చేయించుకుంది. అయితే సెలూన్ సిబ్బంది తన జుట్టును చాలా చిన్నగా కత్తిరించారని ఆమె ఆరోపించింది. కార్పొరేట్ మేనేజర్‌గా, అలాగే మోడలింగ్ అసైన్‌మెంట్‌లలో పాల్గొంటున్న తనకు ఈ హెయిర్ కట్ వల్ల ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నదని పేర్కొంది. దీనివల్ల జూన్ 2018లో ఉద్యోగాన్ని కూడా వదులుకోవాల్సి వచ్చిందని ఆమె వాదించింది. జూలై 2018లో ఆమె వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించింది. 2021 సెప్టెంబర్‌లో కమిషన్ సెలూన్ సేవలో లోపం ఉందని తేల్చి రూ.2 కోట్ల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. హోటల్ యాజమాన్యం దీనిపై అప్పీల్ చేయగా కేసు మళ్లీ కమిషన్‌కు వెళ్లింది. ఈసారి మహిళ తన క్లెయిమ్‌ను రూ.5.2 కోట్లకు పెంచింది. కమిషన్ మళ్లీ రూ.2 కోట్లు 9 శాతం వడ్డీతో ఇవ్వాలని తీర్పునిచ్చింది. అయితే 2026 ఫిబ్రవరి 6న సుప్రీం కోర్టు తుది తీర్పు వెలువరించింది. కోర్టు పరిహారం మొత్తాన్ని రూ.2 కోట్ల నుండి రూ.25 లక్షలకు తగ్గించింది. కోట్ల రూపాయల నష్టాన్ని నిరూపించడానికి సరైన ఆధారాలు అవసరమని స్పష్టం చేసింది. ఆ మహిళ సమర్పించిన పత్రాలు కేవలం ఫోటోకాపీలు మాత్రమేనని, ఆదాయపు పన్ను రిటర్నులు (ITR\T) లేదా వాస్తవ ఆదాయ తగ్గుదలను చూపించే పక్కా ఆధారాలు సమర్పించలేదని కోర్టు గమనించింది. మోడలింగ్ అవకాశాలు కోల్పోయినట్టు చెప్పిన కంపెనీల ప్రతినిధులను కూడా సాక్ష్యంగా పిలవలేదని వెల్లడైంది. భావోద్వేగం, ఊహాగానాలు లేదా సెంటిమెంట్ ఆధారంగా కోట్ల రూపాయల పరిహారం ఇవ్వలేం. బలమైన, విశ్వసనీయమైన ఆధారాలు తప్పనిసరి అని కోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు వినియోగదారుల హక్కుల కేసుల్లో ఒక ముఖ్యమైన మార్గదర్శకంగా నిలిచింది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com